# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 333 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 10 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## గగన్‌యాన్ హాట్ టెస్ట్‌లు సక్సెస్

న్యూఢిల్లీ, జూలై 9 (నమస్తే ఉదయం)



భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపేందుకు చేపడుతున్న 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి ఇస్రో మరో ముందడుగు వేసింది. గగన్‌యాన్ సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్(ఎస్ఎంపీఎస్)కు సంబంధించి రెండు హాట్ టెస్ట్‌లను విజయవంతంగా నిర్వహించింది. జూలై 3న తమిళనాడులోని మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో ఈ హాట్ టెస్ట్‌లు చేపట్టినట్టు ఇస్రో బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.



# నమీబియా పర్యటనలో మోడీ

## ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ, జూలై 9 (నమస్తే ఉదయం)

నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నవీరీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిద్కైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నవీరీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెరటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెరటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.



## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

**వంతెన కూలి**

**నదిలో పడ్డ వాహనాలు**

**9 మంది మృతి..**

**పలువురికి గాయాలు**

అహ్మదాబాద్, జూలై 9 (నమస్తే ఉదయం)

గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం

..మిగతా 2లో

## కేసీఆర్, జగన్‌పై మరోసారి

# రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



**జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం**

**ములాఖతలతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు**

**జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్**

**బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ**

**కొంపముంచిన గులాబీ బాస్**

**ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో**

**సిఎం రేవంత్ వ్యాఖ్యలు**

**పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే**

**సమస్యలన్న ఉత్తమ్**

హైదరాబాద్, జూలై 9 (నమస్తే ఉదయం)

గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉ త్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయల సీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు

..మిగతా 2లో



## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి

# గ్రీన్ సిగ్నల్

**యూరియా అధిక వాడకంపై ఆందోళన**

**తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరాకు జేపీ నడ్డా హామీ**

**ఎరువుల సరఫరాకు మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు**

**యూరియా వాడకం 21 శాతం పెరగడంపై కేంద్రం ఆందోళన**

**ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని అధికారులకు సూచన**

**సేంద్రియ సాగుకు 'ప్రణామ్' పథకం ద్వారా ప్రోత్సాహం**

హైదరాబాద్, జూలై 9 (నమస్తే ఉదయం)

తెలంగాణకు అవసరమైన యూరియా కోటాను పెంచాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర రైతాంగానికి ఎరువుల కొరత రాకుండా చూస్తామని హామీ ఇచ్చింది. అయితే, అదే సమయంలో రాష్ట్రంలో యూరియా వాడకం పెరగడంపై

..మిగతా 2లో

## సిగాచీ ఘటనలో

# ఆచూకీ లేని 8 మంది

**వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు**


**కాలి బూడిదై ఉంటారని వెల్లడి.. కుటుంబాలకు సమాచారం**

హైదరాబాద్, జూలై 9 (నమస్తే ఉదయం)

సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని



అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు- ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



2

## తహావర్ రాణాకు మరోసారి

# కస్టడీ పొడిగింపు

**26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహావర్ రాణా**

**ఆగస్టు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించిన ఢిల్లీ కోర్టు**

**రాణాపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ**

**దాడితో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో వెల్లడి**

**రెక్కీ, ప్రణాళిక అంతా హెడ్లీదేనని ఆరోపణ**

## ఆయిల్ పాము పంటపై ఆసక్తిగల రైతులు

# పథకాల కోసం దరఖాస్తు చేసుకోండి

## ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 9

జిల్లాలో పాము తోటలు పెంచాలని ఆసక్తిగల రైతులు సంబంధిత పథకాల కోసం ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ అధికారి రాజశేఖర్ కోరారు. బుధవారం కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025-26 సంవత్సరం ఆయిల్ పామ్ సాగు కొరకు దరఖాస్తులకు ఆహ్వానం కోరారు. ఆయిల్ ఫామ్ (పామాయిల్) సాగు చేయదలచుకున్న రైతులు తమ ధ్రువీకరణ పత్రాలను ఉద్యాన శాఖ కార్యాలయం లో సమర్పించాల్సిందిగా ఆయన కోరారు. పామ్ ఆయిల్ పంట పైఆసక్తి గల రైతులు ఈ పత్రాలు జతపరచాలని ఆయన కోరారు.భూమి పట్టదారు పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,పైన తెలుపబడిన పత్రాలను మూడు కాపీల జిరాక్స్ కాపీలు కార్యాలయంలో సమర్పించాలన్నారు.ఇతర వివరాలకు



ఉద్యాన శాఖ అధికారి ఎం రాజశేఖర్ మొబైల్ నంబర్ 89777 14295, గద్వాల మండలంఆయిల్ పామ్ ఏరియా ఆఫీసర్ శశిధర్ గౌడ్ మొబైల్ నెంబర్ 7799545418, మందకల్ మండలం ఆయిల్ పామ్ ఏరియా ఆఫీసర్ మేఘరెడ్డి మొబైల్ నెంబర్ 9381720526, ధరూర్ మండలం ఆయిల్ పామ్ ఏరియా ఆఫీసర్ శివ కుమార్ 9603599080 ఫోన్ నంబర్లకు ఫోన్ చేసి ఇతర వివరాలు తెలుసుకోవచ్చని ఆయన సూచించారు.

## కేసీఆర్, జగన్‌పై మరోసారి

# రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు




మొదటి పేజీ తరువాయి...

సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రెబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు

వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రెబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని -ట్రెబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల ప్రక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.



## పాట్నాలో రాహుల్ గాంధీ, తేజస్వి

# భారీ నిరసన

**న్యూఢిల్లీ, జూలై 9 (నమస్తే ఉదయం)**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), కొత్త కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బీహార్‌లో విపక్షాలు భారీ ఆందోళనకు పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ పాట్నాలో సంయుక్తంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉదయం 10 గంటలకు గోలంబర్‌లోని ఆదాయపన్ను కార్యాలయం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు వీరిద్దరి నేతృత్వంలో భారీ ర్యాలీ ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై మహాఘట్‌బంధన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 'చక్కా జామ్' నిర్వహిస్తోంది. హాజీపూర్, సోన్‌పూర్‌లలో ఆర్జేడీ కార్యకర్తలు టైర్లను కాల్చి రోడ్లను దిగ్బంధించారు. హాజీపూర్‌లోని గాంధీ సేతును ఆర్జేడీ మద్దతుదారులు అడ్డుకోగా, సోన్‌పూర్‌లో స్థానిక ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఆందోళనకు నాయకత్వం వహించారు. జెహానాబాద్‌లో ఆర్జేడీ విద్యార్థి విభాగం రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించి నిరసన తెలిపింది. ఈ ఆందోళన కార్యక్రమాలకు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలు, వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ), స్వతంత్ర నేత పప్పు యాదవ్‌తో కూడిన మహాఘట్‌బంధన్ మద్దతు ప్రకటించింది. అత్యంత తక్కువ సమయంలో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ గందరగోళం సృష్టిస్తోందని, ఇది అధికార ఎన్డీయేకు ప్రయోజనం చేకూర్చేందుకేనని తేజస్వి యాదవ్ ఆరోపించారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న భారత్ బంద్‌కు మద్దతుగా కూడా ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. కీలక ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తహవర్ రాణాకు మరోసారి

# కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ, జూలై 9 (నమస్తే ఉదయం)**

26/11 ముంబై ఉగ్రదాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తహవర్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. బుధవారం ముగిసిన కస్టడీ గడువు నేపథ్యంలో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా, ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇటీవల రాణాపై అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. దర్యాప్తులో భాగంగా సహ నిందితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో రాణా జరిపిన టెలిఫోన్ సంభాషణల రికార్డింగ్‌లతో సరిపోల్చేందుకు అధికారులు ఇప్పటికే రాణా గొంతు, చేతిరాత నమూనాలను సేకరించారు. దాడుల కోసం లక్ష్యాలను ఎంపిక చేసేందుకు హెడ్లీకి అవసరమైన మ్యాప్‌లు, సూచనలతో కూడిన చేతిరాత నోట్లను రాణానే అందించాడని ఎన్ఐఏ అనుమానిస్తోంది. అయితే, ఎన్ఐఏ విచారణలో రాణా తనపై ఉన్న ఆరోపణలను పూర్తిగా ఖండించాడు. ముంబై దాడుల ప్రణాళికతో గానీ, వాటిని అమలు చేయడంతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నాడు. తన చిన్ననాటి స్నేహితుడైన హెడ్లీనే రెక్కీ, ప్రణాళిక మొత్తం చూసుకున్నాడని, ఈ దాడికి పూర్తి బాధ్యత అతడిదేనని రాణా తెలిపాడు. విచారణ సమయంలో తాను ముంబై, ఢిల్లీతో పాటు కేరళకు కూడా వెళ్లినట్లు అంగీకరించాడు. ఒక పరిచయస్తుడిని కలిసేందుకే కేరళ వెళ్లినట్లు చెప్పి, ఆ వ్యక్తి వివరాలను అధికారులకు అందించాడు. పాకిస్థాన్ సైన్యంలో వైద్యుడిగా పనిచేసిన రాణాను, ఈ కేసులో విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే.



# అమృత్ పథకాన్ని త్వరగా పూర్తి చేయండి

కొత్తకోట, జూలై 9(నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం పట్టణ బిజెపి నాయకులు మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ 2023 మే నెలలో రూ:5385.05 కోట్ల నిధులు విడుదల చేసిందని వ, కొత్తకోట పురపాలక సంఘానికి 14.95 కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు. ఈ నిధులు దాదాపు 2 సంవత్సరాల 2 నెలలు అవుతున్న పట్టణంలో పనులు ప్రారంభించ లేదని అధికారులపై మండిపడ్డారు. నిధులు విడుదలైన 18 నెలలు కావస్తున్న కొత్తకోట మున్సిపాలిటీలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనులను ప్రారంభించలేదని. అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 18 నెలల అవుతున్న పనులను ప్రారంభించ లేదు. ఈ రెండు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గప్లత్ పార్టీలే అని. స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పనులను తక్షణమే ప్రారంభించి కొత్తకోట అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో

# ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.



# జిఎంఆర్ గప్లత్‌తోనే గెలిచావు

**మాజీ జెడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్**

కొత్తకోట, జూలై 9(నమస్తే ఉదయం) మధుసూదన్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యేగా గప్లత్ తోనే గెలిచావని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్ ఆరోపించారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా, మండల నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలులో ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదని విమర్శించారు. మహిళలకు మహాలక్ష్మి పేరు తో 2,500 ఇచ్చార? 4,000 పింఛన్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రజలను తికమక పెట్టి కార్డులు, పత్రాలన్నిచ్చి మోసం చేసి గెలిచిన గెలుపును గప్లత్ అనకా ఇంకేమంటారని అన్నారు. అభివృద్ధిపై కాంగ్రెస్ చర్చకు సిద్ధమేనా? చర్చకు కొత్తకోట చౌరస్తాకు రావాలని సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై ఎమ్మెల్యే జిఎంఆర్ అనిచిత వ్యాఖ్యలు సరికావన్నారు. నియోజకవర్గానికి గతంలో ఎమ్మెల్యేగా 50,కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. 30 పడకల ఆసుపత్రి , సీసీ కుంట కురుమూర్తి వద్ద 40 కోట్ల, జంగమయ్య పల్లి, వర్ని బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసిన ఘనత ఆల వెంకటేశ్వర్ రెడ్డి దేనని గుర్తు చేశారు. అంతేకాక ఆల వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి రాజకీయ, గుత్తేదారు గా ప్రజలకు ఉన్న అనుబంధాన్ని నేపథ్యాన్ని గుర్తు చేశారు. ప్రశ్నిస్తే మా కార్యకర్తలపై పోలీసులతొ అక్రమ కేసులు పెడుతూ ఇబ్బంది పెట్టడం పట్ల పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. తరచు నల్లమట్టిపై మాట్లాడడం సిగ్గుచేటని నల్ల మట్టి ప్రాజెక్టుల పటిష్టతకు తరలించడమే తప్ప ఎక్కడ లాభ ప్రేక్ష లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు . గతంలో వేసిన శిలాఫలకాలకు మరో సారీ శిలాఫలకాలు వేయడమే తప్ప అభివృద్ధి లేదన్నారు. 30 పడకల ఆసుపత్రికి గత అంచనాలకు 10 లక్షలు పెంచి వచ్చిన మంత్రితో మరోసారి శిలాఫలకం వేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ సత్తా చాటి మెజార్టీ స్థానాలు గెలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొగాకు విశ్వేశ్వర్, కొండారెడ్డి, చెన్నకేశవరెడ్డి, అయ్యన్న, శ్రీనివాసులు,ఖాజమైనదిన్, రవీందర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, వసిమ్ ఖాన్, కటిక శీను, జే.కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి

# గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి...

ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్రానికి యూరియా కోటాను పెంచాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియాను వెంటనే సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సరఫరా అయిన యూరియాను వ్యవసాయేతర పనులకు మళ్లించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని జిల్లాలకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.

అదే సమయంలో, తెలంగాణలో యూరియా వాడకం పెరగడంపై మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో యూరియా అమ్మకాలు ఏకంగా 21 శాతం పెరిగాయని ఆయన గుర్తు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. 'ప్రణామ్' పథకం కింద రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన వివరించారు.

## మిమ్మల్ని ఎలా నమ్మాలి?

**న్యూఢిల్లీ, జూలై 9 (నమస్తే ఉదయం)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు మళ్లీ భగ్గుమన్నాయి. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన కీలక దస్త్రాలను (ఎప్‌స్టీన్ ఫైల్స్) ప్రభుత్వం ఎందుకు తొక్కిపెడుతోందంటూ మస్క్ నేరుగా ట్రంప్‌ను నిలదీయడంతో ఈ వివాదం కొత్త మలుపు తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పుడు అమెరికా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

"ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను ట్రంప్ విడుదల చేయకపోతే ప్రజలు ఆయన్ను ఎలా నమ్ముతారు?" అంటూ మస్క్ మంగళవారం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా నేరుగా ప్రశ్నించారు. అంతేకాకుండా తాను కొత్తగా స్థాపించిన 'అమెరికా పార్టీ' అధికారంలోకి వస్తే ఈ కుంభకోణాన్ని బయటపెట్టడమే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు.

ఇటీవల అమెరికా న్యాయశాఖ (డీఓజే) ఈ కేసుపై కీలక ప్రకటన చేసింది. ఎప్‌స్టీన్ నివాసాలు, ప్రైవేట్ ద్వీపంలో సోదాలు చేసినా ఎలాంటి 'క్లయింట్ లిస్ట్' దొరకలేదని, ఈ కేసుకు సంబంధించి ఇకపై ఎలాంటి సమాచారం వెల్లడించబోమని స్పష్టం చేసింది. ఈ ప్రకటనపైనే మస్క్ తీవ్రంగా స్పందించారు. వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఇదే అంశంపై ట్రంప్‌ను ప్రశ్నించగా, ఆయన ఆ విషయాన్ని దాటవేశారు. "మీరు ఇంకా ఎప్‌స్టీన్ గురించే మాట్లాడుతున్నారా?" అని విలేకరిని ఎదురు ప్రశ్నించారు.

అయితే, గతంలో ట్రంప్, అటార్నీ జనరల్ పామ్ బోండీ ఇద్దరూ ఎప్‌స్టీన్ నెట్‌వర్క్‌ను బయటపెడతామని హామీ ఇచ్చారు. ఆ జాబితా తన డెస్క్‌పై ఉందని బోండీ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం. ఇప్పుడు న్యాయశాఖ అందుకు భిన్నంగా ప్రకటన చేయడంతోనే మస్క్ వంటి వారు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

## ముఖ్యమంత్రి మార్పు

# ఊహాగానాలు

**న్యూఢిల్లీ, జూలై 9 (నమస్తే ఉదయం)**

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీయాంశమైంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో సమావేశం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయింది. ముఖ్యమంత్రి పదవి విషయంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠ ఈ భేటీతో తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవిపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌ల మధ్య ఒప్పందం జరిగిందనే ప్రచారం బలంగా ఉంది. దీని ప్రకారం, తొలి రెండున్నరేళ్లు సిద్ధరామయ్య, ఆ తర్వాత మిగిలిన కాలానికి డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఒప్పందం ప్రకారమే త్వరలో డీకే ముఖ్యమంత్రి అవుతారని ఆయన వర్గం ఎమ్మెల్యేలు, మద్దతుదారులు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి కావాలనే తన ఆశను శివకుమార్ కూడా దాచుకోవడం లేదు. ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, "పదవిని ఆశించడంలో తప్పేముంది?" అంటూ తన మనసులోని మాటను పరోక్షంగా బయటపెట్టారు. అయితే, ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాత్రం తాను ఐదేళ్ల పూర్తికాలం పదవిలో కొనసాగుతానని ధీమాగా చెబుతున్నారు.

ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రియాంక గాంధీతో డీకే శివకుమార్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశమయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# కార్మిక ద్రోహిగా మారిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి : జాన్ వెస్లీ




కాటెదాన్ లో జరిగిన దేశ వ్యాప్త సమ్మె లో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

బుద్వేల్, జూలై9(నమస్తే ఉదయం) : కార్మిక వర్గ ద్రోహి గా మారిన బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సిన అవసరం ఉందని, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. తమ హక్కుల రక్షణ, లేబర్ కోడ్ల రద్దు కోసం కార్మికులందరు బుధవారం నిర్వహించిన దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా కాటేదాన్ లో జరిగిన నిరసన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో కాటేదాన్ రాంచరణ్ ఆయిల్ మిల్ నుంచి ప్రారంభించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఆ ర్యాలీ పరిశ్రమల మీదుగా ఆరాంఘర్ చౌరస్తా, శివరాంపల్లి, దానమ్మ జోపిడీ నుంచి దుర్గా నగర్, కాటేదాన్ చేరుకుంది. అక్కడ నుంచి పాదయాత్రగా కాటేదాన్ సీఐటీయు కార్యాలయానికి వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన కార్మిక సభలో జాన్ వెస్లీ ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు, కార్మిక చట్టాలు తమ హక్కుల రక్షణ కోసం, కేం ద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం సార్వత్రిక సమ్మె చేస్తుంటే బీఎం ఎస్ మాత్రం సమ్మెకు దూరం ఉండి ఇది రాజకీయ సమ్మె అంటు కుంటి సాకులు చెబుతుం డటం కార్మికులకు ద్రోహం చేయడమేనన్నారు. పని గంటలను 8 నుంచి 10గంటలకు, అవసరమైతే 12 గంటలకు పెంచుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లలో పొందుపరచడం బాధాకరమన్నారు. కార్మికులకు అన్యాయం జరుగుతున్నా బీఎంఎస్ మాత్రం కార్పొరేట్ సంస్థలకే వత్తాసు పలుకుతుండటం సిగ్గు చేటన్నారు. వేతనాల కోడ్ రూల్స్ కనీస వేతనాల నిర్ణయంలో డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా కానీ, సుప్రీంకోర్టు రాస్తా కోస్, బ్రెస్ట్ కేసులో ఇచ్చిన తీర్పును గాని పరిగణలోకి తీసుకోక పోవడం బాధకారమన్నారు. ఫ్లోర్ లెవల్ కనీస వేతనం గురించి చెప్పి ఎన్ని సంవత్సరాలకు ఒక సారి వేతనాలు పెరగాలో పేర్కొనకపోవడం కార్మికులకు మోసు చేయడమేనన్నారు. ఇలా కార్మికులకు అన్యాయం చేసే కోడ్ లున్నా చట్టాలకు బీజేపీ ప్రభుత్వం, వారి అనుభంద యూనియన్ బీఎంఎస్ సమర్ధించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే 282 జీవో ను వెంటనే రద్దు చేయాలన్నారు. అందుకోసం ఐ ఎన్ టీ యు సీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సమ్మెలో పాల్గొంటున్న కాంగ్రెస్ అనుబంధభంద సంఘం ఐఎన్టీయుసీకి కార్మికులకు అన్యాయం చేసే జీవోలు వస్తున్నా పట్టదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జె.రుద్రకుమార్, కార్మిక నాయకులు పీసీకే భాస్కర్, ప్రవీణ్, సచిన్, కిషోర్, కాలె రాజు, ఇమ్రాన్, ఎం. రమేశ్, బి. వెంకటయ్య, ఎన్.జం గయ్య, లక్ష్మీరాణి, సబితతో పాటు పలువురు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## కార్మిక సంఘాల దేశ వ్యాపిత
# సార్వత్రిక సమ్మె విజయవంతం

**కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం**

**రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

రాజేంద్రనగర్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి టి ఆనంద్ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవాప్త సమ్మె పిలుపులో భాగంగా ఈరోజు అరంఘర్ చౌరస్తాలో ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోదీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మిక కోడ్ లు అమలులోకి వస్తే 8 గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుంద అని మండిపడ్డారు. సంఘాల రిజిస్ట్రేషన్లు–గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలుశిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ, ఆదానీ ల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చెన్నయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు జి.సాయిలు, ఏ.రాజు, శ్రీకాంత్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, శ్రీకాంత్, ఎల్లప్ప, వెంకటేష్, శేఖర్, విక్రం, అరుణ్, పెంటయ్య, నరసింహులు, నిరంజన్, మల్లారెడ్డి, కార్తీక్, శోభ, సునీత, లక్ష్మి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భర్తను చంపిన భార్య



హత్యకు గురైన షేక్ మహ్మద్

బుద్వేల్, జూలై 9 (నమస్తే ఉదయం) తాగి వచ్చి ప్రతి రోజు గొడవ చేస్తున్న భర్తను ఆయన పడుకున్న సమయంలో భార్య బండరాయితో తల పగులగొట్టి హత్య చేసింది. ఈ సంఘటన బుధవారం ఉదయం మైలా□వుపల్లి డివిజన్ వట్టేపల్లి సైఫీ కాలనీలో జరిగింది. మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి... షేక్ మహ్మద్, షేక్ ఫరీదా లు భార్యభర్తలు, వీరికి 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. షేక్ మహ్మద్ ఎక్కడ పనిచేయకుండ భార్య దగ్గర డబ్బులు అడుక్కుని మద్యానికి అలవాటు పడ్డాడు. ప్రతి రోజు తాగి వచ్చి భార్యతో గొడవ పడుతున్నాడు. షేక్ ఫరీదా ఇండ్లల్లో పనులు చేస్తు కుటు ంబాన్ని పోషిస్తుంది. రెండు రోజులుగా షేక్ మహ్మద్ భార్యతో గొడవ పడుతుండటంతో కోపం వచ్చిన ఆమె బుధవారం తాగి వచ్చి పడుకున్న భర్త ను తలపై బండరాయి తో మోది హత్య చేసింది. సమాచారం తెలుసుకున్న మైలార్ దేవుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృ తదేహాన్ని పోస్టుమారం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. షేక్ ఫరీదా ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపారు.



డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ కు వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు

# బోనాలకు ఏర్పాట్లు చేయండి

బుద్వేల్, జూలై 9(నమస్తే ఉదయం) ఈ నెల 20, 21వ తేదీలలో రాజేంద్రనగర్ సర్కిల్ లో బోనాల ఉత్సవాలు ఉన్న నేపద్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అధికారులు ఆలయాల వద్ద, రహదారులలో ఏర్పాట్లు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఇదే విషయాన్ని బుధవారం రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ నేతృత్వంలో జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ ను కలసి వినతి పత్రం అందజేశారు. గుంతలుగా ఉన్న రోడ్లను బాగు చేయాలని, వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని, ఆలయాల వద్ద పరిశుభ్రత ను పాటించాలన్నారు. డిప్యూటీ కమిషనర్ ను కలసిన వారిలో నాయకులు వై.శ్రీధర్, కోరని సదానంద్. సత్యనారాయణ ముదిరాజ్, బండారి బాలక్రిష్ణ. హరికిషనీ, మల్లేశ్ చారి, విజయ్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.



ఎండ బెట్టిన పూలతో చేసిన చిత్ర పటాలను ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి కి చూపుతున్న విద్యార్థులు

# ఎండబెట్టిన పూలతో చిత్రపటాల తయారీ బేష్: డాక్టర్ రాజిరెడ్డి

బుద్వేల్, జూలై 9(నమస్తే ఉదయం): శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ ఫ్లోరికల్చర్ చదువుతున్న విద్యార్థులు తమ చేతులతో ఎండబెట్టిన పూలతో తయారు చేసిన చిత్రపటాలను బుధవారం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి ముందు ప్రదర్శించారు. పుష్ప శాస్త్రంపై తమ నైపుణ్యంతో రూపొందించిన చిత్రపటాలను చూసిన డాక్టర్ రాజిరెడ్డి విద్యార్థులను అభినందించారు. శాస్త్రీయ విజ్ఞానంతో పాటు కళాత్మకతను ప్రోత్సహిం చాలన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులు, వృత్తి అవకాశాలపై నూతన విధానాలను కనుగొనాలన్నారు. మార్కెట్ ఉన్న రంగాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డాక్టర్ విజయ, కోర్సు ఇంచార్జీ డాక్టర్ సింధూజ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న అత్తాపూర్ కార్పొరేటర్ ఎం సంగీత

## అత్తాపూర్ డివిజన్లో లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బుద్వేల్, జూలై 9(నమస్తే ఉదయం): అత్తాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులుకు బుధవారం స్థానిక కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ శంకుస్థాపనలు చేశారు. హైదర్ గూడ లక్ష్మీనగర్ లో సీసీ రోడ్డు, రాంబాగ్ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు, శివానగర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, నాయకులు వనం శ్రీరాంరెడ్డి, వనం నర్సింహ్మా, ఎస్బీ హరినాథ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కకు జన్మదిన సందర్భంగా చిత్ర లేఖనం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు రాదే శ్యామ్, కృష్ణమాచారి లు

# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

రాజేంద్రనగర్, జూలై 9 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు జన్మదిన సందర్భంగా ములుగు పట్టణంలో రాజేంద్రనగర్ సర్కిల్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు రాదే శ్యామ్, కృష్ణమాచారి లు కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. మంత్రి సీతక్క కు చిత్రలేఖనం పటాన్ని అందజేశారు.




ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఏ ఐ టి యు సీ నాయకులు

# కార్మికులకు అన్యాయం కలిగించే నిర్ణయాలను తీసుకోవద్దు

బుద్వేల్, జూలై 96నమస్తే ఉదయం) కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రధానమంత్రి నరేం ద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త కార్మిక సమ్మేలో బాగంగా ఏఐటీయుసీ ఆధ్వర్యంలో బుధవారం ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు కార్పొరేట్ కుటు ంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. కార్మికులు పోరాడి సాదించుకున్న చట్టాలను ప్రధాని నరేంద్రమోడీ కాలరాద్దామని చూస్తున్నారన్నారు. లేబర్ కోడ్లు అమలులోకి వస్తే కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చెన్నయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు జి.సాయిలు, ఎ.రాజు, శ్రీకాంత్, ఎల్లప్ప, వెంకటేశ్, శోభ, సునీత, లక్ష్మీ లు పాల్గొన్నారు.



పవన్ కుటుంబ సభ్యులకు రూ.30 వేలను అందచేస్తున్న గద్దె యాదగిరి

## వైద్య ఖర్చుల కోసం రూ.30 వేలను అందజేసిన సత్యసాయి పొదుపు సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి

బుద్వేల్, జూలై9(నమస్తే ఉదయం) కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మార్కండేయనగర్ కు చెందిన పవన్ కుటుంబానికి సత్యసాయి పొదుపు సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి బుధవారం రూ.30 వేలను తన వంతు సహయంగా అం దజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పవన్ కుటుంబం తమకు వైద్య ఖర్చుల కోసం సహయ 0 చేయాలని కోరగా ఆయన ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గద్దె యాదగిరి మాట్లాడుతూ, నిరుపేదలను ఆదుకోవడానికి ఎల్లప్పుడు ముందుంటానన్నారు. పవన్ కుటుంబానికి ప్రతి ఒక్కరు చేయూత నందించాలన్నారు. కార్యక్రమంలో పి.సూర్యనారాయణ, గద్దె క్రిష్ణ, వీడం రమేశ్, కోట శ్యామ్, కంది అశోక్, తీరందాస్ నరేందర్, గం జి ధనుంజయ్, బి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లేకుండ నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్‌ను మూసి వేసిన జీహెచ్ఎంసీ అధికారులు



బుద్వేల్, జూలై9 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ చౌరస్తాలో ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ లేకుండ అను టిఫిన్స్ పేరుతో టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తుండగా దానిని బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ ఆధ్వర్యంలో మూసివేయించారు. ఈ టిఫిన్ సెం టర్ కు ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ లేదని, పైగా చౌరస్తా లోని పుట్పాత్ ను ఆక్రమించి ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు ఇబ్బందిగా మారిన టిఫిన్ సెంటర్ ను మూసి వేసినట్లు తెలిపారు. అనుమతి లేకున్నా, శుభ్రత పాటించకున్న చట్టపరపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి దుకాణ యజమాని తమ దుకాణం ముందు డస్టిన్ లు పెట్టుకుని చెత్తను రోడ్లపైన కాకుండ డస్టిన్లో వేసి స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలన్నారు. : అత్తాపూర్ చౌరస్తాలో ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ లేకుండ అను టిఫిన్స్ పేరుతో టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తుండగా దానిని బుధవారం రాజేం ద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ ఆధ్వర్యంలో మూసివేయించారు. ఈటిఫిన్ సెంటర్ కు ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ లేదని, పైగా చౌరస్తా లోని పుట్పాత్ ను ఆక్రమించి ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు ఇబ్బందిగా మారిన టిఫిన్ సెంటర్ ను మూసి వేసినట్లు తెలి పారు. అనుమతి లేకున్నా, శుభ్రత పాటించకున్న చట్టపరపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి దుకాణ యజమాని తమ దుకాణం ముందు డస్టిన్ లు పెట్టుకుని చెత్తను . రోడ్లపైన కాకుండ డస్టిన్లో వేస్ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలి: ఎంపీ డాక్టర్ మల్లు రవి





గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 9(నమస్తే ఉదయం)కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అధికారులు సమిష్టి సహకారంతో పనిచేసి లబ్ధిదారులకు అందించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ , మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం,గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయతీ రాజ్,శిశు సంక్షేమం,పౌర సరఫరాలు, పరిశ్రమల శాఖల అధికారులతో వారు చేపట్టిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎం.పి. మల్లు రవి మాట్లాడుతూ, నీతి ఆయోగ్ దేశ వ్యాప్తంగా టాప్%-%5 ర్యాంకింగ్‌లో గట్టు బ్లాక్ స్థానాన్ని సాధించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ, ఈ ఘనతకు కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. బ్యాంకర్లు జిల్లాలో కేటాయించిన లక్ష్యం మేరకు అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలన్నారు.వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించే విధంగా పంట రుణాలు, ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు విరివిగా రుణాలు అందించాలని జాతీయ, ప్రైవేటు, గ్రామీణ బ్యాంకులకు సూచించారు. ఎర్రవల్లి, ధరూర్ మండల కేంద్రాలలో కొత్తగా ఎస్. బి.ఐ. బ్రాంచ్ లను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు బ్యాంకర్లు సత్వర చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆదేశించారుగ్రామీణ అభివృద్ధి క్రింద జిల్లాలో 1.56 లక్షల జాబ్ కార్డ్ లు జారీ చేయడం జరిగిందన్నారు. గత మూడు మాసాలుగా ఉపాధి హామీ పథకం కింద 2,074 పని దినాలు కల్పించి రోజుకు రూ. 307/- రూపాయల చొప్పున మొత్తం 14.45 కోట్ల రూపాయలను కూలీలకు దినసరి భత్యం అందించడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నర్సరీలు, ప్లాంటింగ్, ఫిట్టింగ్, మెయింటెనెన్స్ తదితర పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు.స్వచ్ఛభారత్ పథకం కింద జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అంతేగాక జిల్లాలో 17,549 మందికి వృద్ధాప్య,వితంతు తదితర పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిధులతో వ్యవసాయ శాఖలో ఆరు వేల మంది రైతుల పంట పొలాల మట్టి నమూనాల సేకరించి సాయిల్ హెల్త్ క్రింద హెల్త్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎన్ సి డి కార్యక్రమం కింద మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయడం జరుగుతుందని,బిపి,షుగర్, క్యాన్సర్ లాంటి వ్యాధుల పట్ల పరీక్షలు నిర్వహించి 57,400 మందికి బిపి, 26,000 మందికి డయాబెటిస్ వ్యాధులు ఉన్నట్లు గుర్తించి వారికి మందులు అందజేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో 661 టీవీ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందజేయడం జరుగుతుందని అలాగే వారికి ప్రతినెల వారి ఖర్చులను మాత్రం మూడు వేల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో 10 పి హెచ్ సి లు, 57 సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.3,328 మందికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్సలను అందజేయడం జరిగిందని తెలియజేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 12 కేజీబీవీ పాఠశాలల్లో 3994 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో 91% ఫలితాలను సాధించినట్లు తెలిపారు.అన్ని పాఠశాలల్లో కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం క్రింద నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫారాలను అందించడం జరిగిందని తెలియజేశారు.శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాలలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అలాగే మరుగుదొడ్లు మరమ్మతులు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 255 గ్రామపంచాయతీలు,హాబిటేషన్ లకు ఇంటింటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందించడం జరుగుతుందన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద వేసవిలో అవసరం మేరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్యాంకర్లతో కూడా నీటి సరఫరా చేయడం జరిగిందని,అవసరమైన బోరుబావులను మరమ్మతులు చేయించి నీటిని అందించినట్లు ఆయన తెలిపారు.ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన కింద పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు.అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు సంరక్షిస్తున్నారని తెలిపారు.జిల్లాలో మొత్తం 40 శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించడం జరుగుతుందన్నారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,దిశ కమిటీ సభ్యులు సరిత,గిరిబాబు,శంకర్,రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కొరకే పోలీస్ షి టీమ్స్: ఎస్సై తేజస్విని

**మహిళలు ఏలాంటి వేదింపులకు గురైన**

**8712670312 కు కాల్ చేయండి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 9(నమస్తే ఉదయం)**







మహిళల భద్రత కొరకే పోలీస్ షి టీమ్స్ పనిచేస్తున్నాయని ఎస్సై తేజస్విని అన్నారు.బుధవారం మానపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో షీ టీం ఇంచార్జ్ ఎస్సై తేజస్విని , షీ టీం సభ్యులు ఎస్ పి టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు షి టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థినీ లకు అసలు షీ టీం అంటే ఏంటో?గుడ్ టచ్ బాడ్ టచ్, ఇవేటేసింగ్ , ర్యాగింగ్, హారాసెమెంట్ , మొబైలలో ఇన్స్టాగ్రామ్ చాటింగ్ ద్వారా ట్రాప్పింగ్ లాంటి అంశం పై అవగాహనా కల్పించారు.స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డిడయాల్ డి100డి కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు.అలగే మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడమాస్టర్ శివ ప్రసాద్ , షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు , అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వలసపాలనను మించిన ఆర్థిక అసమానతలు

**పోరాటాన్ని తీవ్రతరం చేయాలి పాలకులను ప్రశ్నించాలి: సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య**






హైదరాబాద్, జూలై 9(నమస్తే ఉదయం)కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని రాష్ట్ర సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేపట్టిన ఒక రోజు సమ్మెను పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ లోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసీఈయూ) అధ్యక్షులు డి.గిరిధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో వలసపాలనను మించిన ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త సమ్మెకు కొద్ది రోజుల ముందే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు పని గంటలను పెంచుతూ ఉత్తర్వులిచ్చాయని చెప్పారు. దేశంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా సులభతర వాణిజ్యం కోసం మార్పు తెస్తున్నట్టు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్మికశక్తిని చౌకగా ఉపయోగించుకోవడంతో పాటు దేశంలో బలంగా ఉన్న కార్మికోద్యమాన్ని బలహీనం చేసేందుకు వీలుగా 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చాలని నిర్ణయించినట్టు వివరించారు. కార్మికులు పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నారనీ, ఆ సమస్యను ఎదుర్కొనేందుకు అంతే స్థాయిలో పోరాటం తీవ్రంగా ఉండాలని సూచించారు. సింగరేణితో పాటు అనేక సంస్థల్లో సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అధికారులు కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కనీసవేతనాలు అత్యధిక మంది కార్మికులకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కుటుంబం బతికేందుకు రోజుకు రూ.170 సరిపోతాయని మోడీ సర్కార్ చెబుతున్నదన్నారు. మరోవైపు ఐఎల్ ఓ రోజుకు పని గంటలను 6 గంటలకు పరిమితం చేయాలని సూచిస్తే, కార్పొరేట్లు వారానికి 70 నుంచి 90 గంటలు పని చేయాలంటున్నారని తెలిపారు. ప్రపంచంలోనే 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మన దేశమని పాలకులు చెబుతున్నారనీ, ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం రోజు రోజుకు దిగజారిపోతున్నాయని విమర్శించారు. సంపదను సృష్టిస్తున్న కార్మికుల వేతనాలు మాత్రం హీనంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్త చేశారు. ప్రజలు, కార్మికులు జాతీయోద్యమ స్ఫూర్తితో పాలకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాజకీయ మద్దతు లేకున్నా సరే చారిత్రాత్మక పోరాటాన్ని చేసిన బొంబాయి వర్కర్స్ యూనియన్ ను స్ఫూర్తిగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోస్ మాట్లాడుతూ రైతుల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్మికులు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, కార్మికుల పాత్ర లేకుండా కేవలం విదేశీ పెట్టుబడులతో దేశం అభివృద్ధి చెందదని తెలిపారు.

**ప్రయివేటీకరణను అడ్డుకుంటాం-శ్రీకాంత్ మిశ్రా**

ఎల్ఐసీ ప్రయివేటీకరణను అడ్డుకుంటూనే ఉంటామని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా తెలిపారు. రూ.5 కోట్ల మూలధనంతో ప్రారంభమై ఉద్యోగులు, ప్రజల భాగస్వామ్యంతో రూ.55 లక్షల కోట్ల సంపద సమకూర్చుకున్న ఎల్ఐసీని ప్రయివేటుకు అప్పజెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలోని వాణిజ్యంతో పాటు పాకిస్తాన్ తో యుద్ధం తదితర అంశాల్లో అమెరికా జోక్యం పెరిగిపోతున్నదని తప్పుపట్టారు. ఎల్ఐసీకి ఉన్న సావరీన్ గ్యారంటీని తొలగించాలని యుఎస్ ఒత్తిడి చేస్తున్నదని ఆరోపించారు. అదే జరిగితే బీమారంగానికి అది గొడ్డలిపెట్టుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశమున్నప్పటికీ 36 శాతమే నిధులు వస్తున్నాయనీ, ఈ నేపథ్యంలో దాన్ని 100 శాతానికి పెంచాలనుకోవడం తిరోగమన చర్యగా అభివర్ణించారు. రాబోయే వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో బీమా చట్ట సవరణ బిల్లు ప్రవేశపెడుతున్నారనీ, ఎల్ఐసీ స్వతంత్ర ప్రతిపత్తిని తగ్గించే చర్యలను వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. బ్యాంకుల విలీనానికి అంగీకరించిన ప్రభుత్వం ప్రభుత్వ సాధారణ బీమా సంస్థల విలీనానికి ఎందుకు ఒప్పుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే క్లాస్ 3, క్లాస్ 4 నియామకాలను చేపట్టాలనీ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి వర్తింపజేయాలని మిశ్రా డిమాండ్ చేశారు. ఏఐబీఇఏ నాయకులు బీ.ఎస్.రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్లకు తలొగ్గిన కేంద్రం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ లను తెస్తున్నదని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని సూచించారు. బ్యాంకుల ప్రయివేటీకరణకు పూనుకుంటే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో అధిక సంఖ్యలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలనీ, ఏళ్ల తరబడి తాత్కాలిక ఉద్యోగులుగా పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా పలువురు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ఐసీ దక్షిణ మధ్య జోనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్, బ్యాంక్ ఆఫీసర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్, బెఫీ నాయకులు నాయకులు గంగాధర్, సతీష్ తదితరులు మాట్లాడారు. హరీశ్ బాబు, సతీష్ (ఆర్ బీఐ), ఎం.శివశంకర్ (జీఐసీ), కె.వేణుగోపాల్, జయరాజు (ఎల్ఐసీ పెన్షనర్స్ అసోసియేషన్) సంఘీభావం తెలిపారు. ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి ఎల్.మద్దిలేటి, జోనల్ నాయకులు పి.సుజాత, తిరుపతయ్య, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.



సందీప్ ను సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ భరత్ భూషణ్, బిజెపి నాయకులు

# బ్యాంకు ఉద్యోగం సాధించిన కొత్తకోటకు చెందిన పి సందీప్

కొత్తకోట, జూలై 9 (నమస్తే ఉదయం) బ్యాంకు అధికారుల భర్తీ ప్రక్రియలో కొత్తకోటకు చెందిన పసుపుల సందీప్ ప్రతిభ చాటి ఉద్యోగాన్ని సాధించారు. పోటీ పరీక్షలు ప్రతిభకు పట్టం! ఉద్యోగానికి సిద్ధం!! అయ్యారు. కొత్తకోట లోని ఎస్సీ కాలనీకి చెందిన పి సురేష్ కుమారుడు పసుపుల సందీప్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ వ్యవసాయ ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపిక అయిన సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలోనాయకులు సందీప్ ను సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిభగల యువతీ, యువకులకు లక్షలాది ఉద్యోగాలు ఇస్తుందని చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలు, 277 బూత్ అధ్యక్షులు జనంపల్లి ఏలియా, కాలనీ పెద్దలు జనంపల్లి రత్నం, గుర్రం గడ్డ బాబు , సందీప్ తాత నానమ్మలు పాల్గొన్నారు. ఉద్యోగానికి ఎన్నికైన సందీప్ కు వారి కుటుంబ సభ్యులకు బిజెపి నాయకులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నీటి ట్యాంకర్ల నిర్వాహకులు

# సకాలంలో నీటి ట్యాంకర్ బిల్లులు చెల్లించాలి

బుద్వేల్, జూలై 96నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ జలమండలి ఫిల్టర్ బెడ్స్ వద్ద బుధవారం నీటి ట్యాంకర్ల నిర్వాహకులు, డ్రైవర్లు నిరసన కు దిగారు. నీటి ట్యాంకర్ బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. ట్యాంకర్ల ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో ట్రాఫిక్ పోలీసులు తరచు చలాన్లు వేస్తున్నారన్నారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నీటి ట్యాంకర్లను నింపాలని అంటున్నారని, అలా కాకుండ సాయంత్రం 5 గంటల వరకే నీటి ట్యాంకర్లను నింపేలా చూడాలన్నారు.



# ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

గద్వాల ప్రతినిధి, జూలై9(నమస్తే ఉదయం) జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘ నంగా నిర్వహించారు. భరతమాత, స్వామి వివేకానంద చిత్ర పటాలకు పూలమాలలు వేసి, జెండాను ఆవిష్కరించి, భారీ ర్యాలీ నిర్వహించారు. గద్వాల నగరంలోని రామానంద తీర్థ చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరల్డ్ ఆర్గనైజింగ్ ఆఫ్ స్టూడెంట్ అండ్ యూత్ నేషనల్ కన్వీనర్ చలమాల నిఖిత మాట్లాడుతూ.......దేశవ్యాప్తంగా 54 లక్షల మంది విద్యార్థులతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ ఆవిర్భవించిందన్నారు. 10 వేల శాఖలను కలిగి ఉందని.. అన్ని ప్రాంతాల్లో ఒకేసారి జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఘనత ఏబీవీపీకే దక్కిందన్నారు. ఆవిర్భావం నుంచి విద్యా ర్థుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం అలుపెరుగని ఉద్యమాలు, అంతులేని పోరాటాలు చేస్తూ విద్యార్థులకు, సమాజానికి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల నగర అధ్యక్షులు కావలి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నరేష్ పటేల్, ఎంఎఎల్ డి కళాశాల అధ్యక్షుడు రఘువంశి, ఉపాధ్యక్షుడు తేజ గద్వాల నగర మీడియా ఇన్చార్జ్ సురేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి నరేష్, సాయి సత్య రెడ్డి, నితిన్, రమేష్, సూరజ్,నవీన్,తారక్ , సాయి హర్ష, చంద్రశేఖర్, కౌశిక్, రాకేష్ , పూర్వ కార్యకర్తలు జి తిరుమలేష్, లక్ష్మీపుత్ర శ్రీనివాస్, గణేష్, వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.